www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -275 శుక్రవారం 20 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## పార్లమెంట్ ప్రాంగణంలో
## జై భీమ్ నినాదాల మోత

- అమిత్ షా క్షమాపణ చెప్పాలని విపక్షాలు డిమాండ్
- మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ కోరుతూ ధర్నా
- రాహుల్, ఖర్గే తో సహా విపక్షాల బైఠాయింపు
- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
- తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
- తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి




న్యూఢిల్లీ,డిసెంబర్ 19,ప్రజావినికిడి: పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

మిగతా 2లో.

## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై
# సిట్ విచారణ



- వైఎస్ ప్రభుత్వం అప్పు తెచ్చి నిర్మించిన అద్భుత సంపదను అప్పనంగా అమ్ముకున్న గత ప్రభుత్వ పెద్దలు
- ఎన్నికల ముంగిట్లో హడావుడి నిర్ణయం
- ఓటమి తప్పదని తెలిసే టెండర్లు
- బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు సూచన మేరకే విచారణకు నిర్ణయం
- కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు ఖరారు
- అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- తొలుత టెండర్లు రద్దు చేయండి : హరీశ్‌రావు సవాల్



హైదరాబాద్,డిసెంబర్ 19ప్రజావినికిడి: ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు

మిగతా 2లో.

## తప్పు చేయలేదు..భయపడేది లేదు

- ఏమైనా చేసుకోండి
- దమ్ముంటే అసెంబ్లీలోచర్చకు పెట్టండి
- అబద్ధాలు చెప్పిగవర్నర్‌ను ఒప్పించారేమో తెలియదు
- కరప్షనే లేనప్పుడు..యాంటీ కరప్షన్ కేసుఎలా పెట్టారు?
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఫైర్
- నేడు హైకోర్టులో కెటిఆర్ క్వాష్ పిటిషన్

2 లో



## బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం


**ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి**

**అప్పులపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్**




హైదరాబాద్,డిసెంబర్ 19ప్రజావినికిడి: తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. మిగతాది 2లో...

## మార్చి 21 నుంచి
## టెన్త్ పరీక్షలు



హైదరాబాద్,డిసెంబర్ 19ప్రజావినికిడి: రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. 2025 మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఈ మేరకు బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(ఎస్ఎస్‌సి) శుక్రవారం పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. సైన్స్ పరీక్షలు రెండు రోజుల పాటు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. మార్చి 21 ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న ఇంగ్లీష్, 26న గణితం, 28న ఫిజిక్స్, 29న బయాలజీ, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగనున్నాయి. ఏప్రిల్ 3న ఒకేషనల్ కోర్సు పేపర్ 1 భాషా పరీక్ష, 4న ఒకేషనల్ కోర్సు పేపర్ 2 భాషా పరీక్ష జరుగనుంది. మల్టీపుల్ చాయిస్ ప్రశ్నల పత్రం(ఆబ్జెక్టివ్ పేపర్) పార్ట్ బి పరీక్ష చివరి అర గంట ముందు ఇస్తారు. విద్యార్థులు ఆ 30 నిమిషాల్లోనే అందులోని పది ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ పేపర్‌కు మాత్రం పార్ట్ బి కూడా పార్ట్ ఎ కూడా ఇస్తారు. మిగతాది 2లో...

# ఏ1గా కెటిఆర్




- కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్
- 55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు
- ఎ1గా కెటిఆర్, ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు



ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది.

2 లో



బిఎల్ఎన్‌రెడ్డి



అర్వింద్‌కుమార్

## ప్రతిపక్ష నేత ఎందుకు సభకు రావడం లేదు..

- మంత్రి కోమటిరెడ్డి



ప్రజావినికిడి,(హైదరాబాద్):అసెంబ్లీ సమావేశాలు ఇవాళ (గురువారం) ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో విపక్షాల తీరుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు.సభలో చర్చ జరగకుండా అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. సభలో ప్లకార్డులు ప్రదర్శించొదని స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదేశించారు.వెల్‌లోకి రావడం,నినాదాలు చేయడం సరికాదని స్పీకర్ సూచించారు. మనం పెట్టుకున్న రూల్స్ మనమే ఉల్లంఘించడం సరికాదని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.హరీష్‌రావు ఏ హోదాలో అడుగుతున్నారు. మంత్రి కోమటిరెడ్డిసభలో ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతుంది. క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నోత్తరాల్లో మాట్లాడటంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం తెలిపారు.హరీష్‌రావు ఏ హోదాలో అడుగుతున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అందరిలాగే ఎమ్మెల్యే అని.. ఎల్వోపీ లీడర్ సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. హరీష్ రావు ఎల్వోపి కాదు.డిప్యూటీ లీడర్ కూడా కాదని చెప్పారు. ఆయనకు పదే పదే మాట్లాడే అవకాశం ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. హరీశ్‌రావు ఏ హోదాలో మాట్లాడుతున్నారో చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిలదీశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# ఎ1గా కెటిఆర్

## కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్

### 55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు

### ఎ1గా కెటిఆర్, ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు

హైదరాబాద్,డిసెంబర్ 19ప్రజావినికిడి: ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్‌ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది.

ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷-లకెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్‌ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే ముమ్ముందు ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్స్‌లో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

# పార్లమెంట్ ప్రాంగణంలో జై భీమ్ నినాదాల మోత

(మొదటి పేజి తరువాయి)

ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేడ్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

# తప్పు చేయలేదు..భయపడేది లేదు

హైదరాబాద్,డిసెంబర్ 19ప్రజావినికిడి: తెలంగాణను ఎలక్ట్రిక్ వాహనాలకు హబ్‌గా మార్చాలనే లక్ష్యంతోనే హైదరాబాద్‌లో ఫార్ములా -ఈ కార్ రేస్ నిర్వహించామని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి.రామారావు తెలిపారు. ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ తీసుకురావాలని, భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే అవుతుందన్న ఉద్దేశంతో ఫార్ములా- ఈ కార్ రేస్ పెట్టాలని నిర్ణయించామని చెప్పారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్, రీసెర్చ్, మానుఫ్యాక్షరింగ్ హబ్ ఉద్దేశంతో తాము ఈ కార్ రేసు నిర్వహించామని తెలిపారు. తాము ఫార్ములా 1 తో సంప్రదిస్తే తొలుత రామన్నారని, ఎన్నో తంటాలు పడి వారిని ఒప్పించామని చెప్పారు. ఎఫ్‌ఎంఎస్‌సిఐ, ఎఫ్‌ఐఎ అనే రెండు సంస్థలు ఈ రేసులు నిర్వహిస్తాయని కెటిఆర్ అన్నారు. రేస్ అనేది నాలుగు సంవత్సరాలు జరుగుతుందని, ఎఫ్-1 రేస్‌పై నగరాల అభివృద్ధి ఆధారపడి ఉందని వెల్లడించారు.రేసింగ్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్స్ రాకతో మరింత పాపులారిటీ వచ్చిందని చెప్పారు. చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు 2001లో శామీర్‌పేట దగ్గర జీనోమ్ వ్యాలీ పెట్టారని, ఈరోజు అది ప్రపంచ వ్యాప్తంగా వ్యాక్సిన్ల ఉత్పత్తికి కేంద్రంగా మారిందని వ్యాఖ్యానించారు. ఫార్ములా -ఈ కార్ రేస్ వ్యవహారంలో ఎసిబి కెటిఆర్‌పై కేసు నమోదు చేసిన నేపథ్యంలో గురువారం రాత్రి తెలంగాణ భవన్‌లో మాజీ ఎంఎల్‌ఎ పట్నం నరేందర్‌రెడ్డి, పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నగరంలో ఈ- కార్ రేసు జరపాలని ఎన్నో ప్రయత్నాలు జరిగాయని, 2001 లోనే చంద్రబాబు ఫార్ములా-1 రేస్ పెట్టాలని ప్రయత్నించారని అన్నారు. దురదృష్టవశాత్తూ చంద్రబాబు ప్రయత్నాలు ఫలించలేదని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తులు, ప్రభుత్వం కలిపి ఈ రేస్ కోసం పెట్టిన ఖర్చు రూ.150 కోట్లు అయితే%ౡ% దాదాపు రూ.700 కోట్ల ఆదాయం వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులకు రూ. 55 కోట్లు చెల్లించింది వాస్త వం అని కెటిఆర్ స్పష్టం చేశారు. లైసెన్స్ ఫీజు రూ. 74 లక్షలు వాపస్ పంపుతూ ఎఫ్‌ఎంఎస్‌ఏ వాళ్లు లేఖ రాశారని అన్నారు. ఇందులో అవినీతి జరిగిందెక్కడో చెప్పాల ని డిమాండ్ చేశారు. 25 అక్టోబర్ 2022న నాలుగు సీజన్ల కోసం సంతకాలు చేశామని చెప్పారు. ఇది హైదరాబాద్ ఈవెంట్ కాదు.. ఇది ఇండియా ఈవెంట్ అని పేర్కొన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఫార్ములా ఈ వాళ్లతో పాటు గ్రీన్ కో అనే ప్రమోటర్ కంపెనీతో కలిపి భాగస్వాములను చేశామని చెప్పారు. ఫిబ్రవరి 10, 2023లో రేసింగ్ నిర్వహించామని తెలిపారు. ఆ వారం రోజుల పాటు మొబిలిటీ వీక్ అమలు చేశామని, హ్యుందాయ్, అమర్ రాజా కంపెనీ వంటి ఎలక్ట్రిక్ కంపెనీలు పెట్టుబడులతో వచ్చాయని వివరించారు. హైదరాబాద్‌లో జరిగే ఈవెంట్‌కు హెచ్‌ఎండిఎ రూ. 35 కోట్లు ఖర్చు చేసిందని,గ్రీన్ కో ప్రైవేట్ కంపెనీ ప్రమోటర్ రూ. 110 కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు.ఈ రేస్ వల్ల హైదరాబాద్‌కు 82 మిలియన్ డాలర్ల ఎకనామిక్ బెనిఫిట్ వచ్చిందని నెల్సన్ అనే సంస్థ అధ్యయనం చేసి రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. అయితే ప్రమోటర్‌గా వ్యవహరించిన గ్రీన్ కో కంపెనీ వాళ్లు తమకు లాభం రాలేదని, రేసు నిర్వహణ నుంచి తప్పుకుని, వచ్చే ఏడాది చేయలేమని చెప్పారని గుర్తు చేశారు. 2023లో ఎన్నికలు, ఇతర కార్యక్రమంలో కారణంగా జూన్ నాటికి సెక్రటరి అరవింద్ కుమార్ వచ్చి.. నాలుగేళ్ల అగ్రిమెంట్ ఉందని అడిగారని, ఈవీలకు తెలంగాణ హబ్ కావాలంటే.. ఎలన్ మస్క్ లాంటి వ్యక్తిని పట్టుకొచ్చి ప్రపంచ దృష్టిని ఆకర్షించాలనేది తమ ప్రయత్నం అని పేర్కొన్నారు. 3 ఆగస్టు 2023న ఫార్ములా ఈ నుంచి ఈమెయిల్ వచ్చిందని, హెచ్‌ఎండీఏ నుంచి 55 కోట్లు కడుదామని చెప్పానని అన్నారు. రేస్ పోనివొద్దని.. ప్రమోటర్‌ను వెతుకుదామని చెప్పానని పేర్కొన్నారు. 2023లో అక్టోబర్ 5,అక్టోబర్ 11 తేదీలలో అరవింద్ కుమార్ రెండు దఫాలుగా డబ్బులు పంపించారని చెప్పారు. అక్టోబర్ 19న హైదరాబాద్‌ను కాలేండర్‌లో చేర్చుతూ ఫార్ములా ఈ రేస్ వారు నిర్ధారించారని, ఆ డబ్బులు కట్టడం వల్ల రేస్ మిగిలిందని వివరించారు. డబ్బులు కట్టకపోతే రేస్ పోయేదని, అభాసు పాలయ్యే వాళ్లం అని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఇలాంటివి జరుగుతుంటాయని, ఇది మొదటిసారి కాదు.. ఇదే చివరిది కాదని వ్యాఖ్యానించారు. ఈ రేస్‌కు ఖర్చు మొత్తం హెచ్‌ఎండిఎ పెట్టిందని, హైదరాబాద్‌లో జరిగే ఏ కార్యక్రమం అయినా హెచ్‌ఎండిఎ దగ్గరుండి చూసుకుంటుందని తెలిపారు. ఫార్ములా -ఈ చీఫ్ రేవంత్ రెడ్డిని కూడా కలిశారని అన్నారు. రేస్ నిర్వహణ పట్ల రేవంత్ పాజిటివ్‌గా స్పందించారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టిందని మండిపడ్డారు. అంతేకాదు.. ఆ మీటింగ్‌లో దాన కిషోర్ కూడా ఉన్నారని అన్నారు. వచ్చే మూడేళ్లు కూడా హైదరాబాద్‌లో రేస్ నిర్వహిస్తామని ఫార్ములా -ఈ చీఫ్ ప్రభుత్వానికి చెప్పారని పేర్కొన్నారు.

# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

(మొదటి పేజి తరువాయి)

. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# మార్చి 21 నుంచి టెన్త్ పరీక్షలు

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ తేదీ పరీక్ష సమయం**


2025 మార్చి 21 ఫస్ట్ లాంగ్వేజ్ ఉదయం 9.30- నుంచి 12.30
మార్చి 22 సెకండ్ లాంగ్వేజ్ ఉదయం 9.30- నుంచి 12.30
మార్చి 24 ఇంగ్లీష్ ఉదయం 9.30- నుంచి 12.30
మార్చి 26 గణితం ఉదయం 9.30 నుంచి -12.30
మార్చి 28 సైన్స్ పార్ట్ 1(ఫిజిక్స్) ఉదయం 9.30 నుంచి -11.00
మార్చి 29 సైన్స్ పార్ట్ 1(బయాలజీ) ఉదయం 9.30 నుంచి -11.00
ఏప్రిల్ 2 సోషల్ స్టడీస్ ఉదయం 9.30- నుంచి 12.30

# బిఆర్‌ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజి తరువాయి)

అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్‌ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బ్జడెట్ రాష్టాన్నే్ర అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బ్జడెట్‌తో రాష్టాన్ని్ర కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్టాన్రికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

# అయ్యప్ప స్వాములకు ఎం.ప్రభు గుప్త నిత్యాన్నదానం..



ప్రజావినికిడి,(సికింద్రాబాద్): చిలకలగూడా రైల్వే కాలనీ లో అంజనీ పుత్ర భజన సమాజ్ ఆధ్వర్యంలో ఎం.ప్రభు గుప్త అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన%శీ%. అల్పాహార కార్యక్రమాని 19 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఇళ్లలో వసతి లేని అయ్యప్ప స్వాముల కోసం ఈ అన్నదాన వితరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప స్వాములు ఇక్కడికి ప్రతిరోజు వచ్చి భిక్ష తిని వెళ్తున్నారన్నారని వడ్డిస్తున్నామని ప్రభు గుప్తా గురుస్వామి తెలిపారు.అయ్యప్ప మాలధారులు 41 రోజుల పాటు సుచిగా, పవిత్రంగా తయారు చేసే భిక్ష తినాలి. ఇంట్లో ప్రతిరోజూ తయారు చేసుకోవడం కాస్త కష్టమైన పని ఒక్కోసారి కుదరకపోవచ్చు. అందుకే అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు.సంక్రాంతి జ్యోతి దర్శనం వరకు ఈ అన్నదాన సేవలు కొనసాగుతూ, ఉంటాయి.అయితే అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడంలోఅంజనీ పుత్ర భజన సమాజ్ ఆదర్శంగా నిలుస్తున్నది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 20 డిసెంబర్ 2024

# తెలంగాణ పార్క్ లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట): గురువారం రోజు ఉదయం కొత్తపేట డివిజన్ నాగేశ్వర్ నగర్,ఎస్ఆర్ఎల్ కాలనీ,తెలంగాణ పార్క్ లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం కాలనీలో ఉన్నటువంటి సమస్యలను పరిశీలించడం జరిగింది.అనంతరం కాలనీలో ఉన్నటువంటి సమస్యలను పరిశీలించడం జరిగింది.గాయత్రి పురం నుంచి నాగేశ్వర్ నగర్,శ్రీ రామలింగేశ్వర కాలనీ మీదుగా మూసినదికి వెళుతున్నటువంటి బాక్స్ డ్రైనేజ్ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో డి ఈ నవీన్ కుమార్ కు, డివిజన్ఏ ఈ మాతృనాయక్ గారిని పిలిపించి వెంటనే నిలిపివేసినటువంటి బాక్స్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని మరియు పూర్తయిన చోట నూతన సిసి రోడ్లను ఏర్పాటు చేసేలా చూడాలని ఏఈ ని కోరారు.మరియు తెలంగాణ పార్క్ లో పర్యటించి పరిసర ప్రాంతాన్ని పరిపాలించడం జరిగింది.పార్క్ అభివృద్ధి కొరకై అధికారులతో సంప్రదిస్తున్నామని పార్క్ అభివృద్ధి కూడా త్వరలో పూర్తయ్యేలా చూస్తామని పేర్కొన్నారు.పార్కులో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే కాలనీలలో కూడా రోడ్లన్నీ సమయం ప్రకారం ఊడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సానిటైజేషన్ డిఈ చందన కు తెలియజేశారు, కాలనీలలో ఉన్నటువంటి డ్రైనేజీ, విధి దీపాలు లాంటి సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో అధికారులు బుచ్చయ్య, సానిటైజేషన్ సూపర్వైజర్ ప్రేమ్, భరత్,రాజు రెడ్డి, కాలనీ వాసులు సుధాకర్, విజయభాస్కర్, జంగయ్య,లక్ష్మీరాజు, రవి,రాకేష్ యాదవ్, నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని రక్షించాలి..

**నేరేళ్ల చెరువు గ్రామ యువకుల మొర..**

**ప్రభుత్వ భూమిని కాపాడాలని ఫరూఖ్ నగర్ తహసిల్దార్ కు వినతిపత్రం..**

**ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు కల్పించుకోవాలని వినతి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల రెవెన్యూ పరిదిలో గల సర్వే నెంబర్ 228, 229 లో 4.26 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారనీ నేరెళ్ల చెరువు గ్రామ యువకులు ఫరూఖ్ నగర్ మండల తహసిల్దార్ ను కలసి వినతి పత్రం అందజేశారు.బూర్గుల రెవెన్యూ పరిదిలో గల సర్వే నెంబర్ 228లో 3.09 గుంటల, 229 లో 1.17 గుంటల భూమి మొత్తం 4.26 గుంటల భూమి షభీర్ అలీ అనే రైతు కు చెందినది.అట్టి భూమిని ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి స్వాదిన పర్చుకుని ఆ భూమిలో నీటి నిల్వ కుంటలను నిర్మించటం జరిగిందనీ,దానికి సంబందించిన వివరాలు అప్పటి 1997 సంవత్సరం సేత్వార్ లో నమోదు అయిఉంది అని, అంతే కాదు దానికి సంబంధించిన ఫైల్ నెంబర్: ఎల్ఏబి3/488/97 లో వివరాలు ఉన్నాయి అని పేర్కొన్నారు.కానీ ప్రభుత్వ రికార్డులలో అట్టి భూమి షబ్బీర్ అలీ పేరుతోనే ఉండటంతో ఆ భూమిని బండ్ల శివబాబు వ్యాపారస్తుడు కొనుగోలు చేసినట్లు డాక్యుమెంట్లు చేసి ఆ భూమిలో ఉన్న నీటి కుంటలను తొలగించి యంత్రాలతో సదును చేసుకొని,ఆ భూమిలో బోర్లు వేసుకుని ప్రహరీ కట్టుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నాడు అని తెలిపారు.గత శనివారం నాడు (డిసెంబర్ 14 ) ఆ భూమిలో ప్రవేశించి బోర్ వేస్తుండటం చూసి గ్రామ ప్రజలు అడ్డుకుని పంపించివేశారని యువకులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని కాపాడాలని తహసిల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు భూపాల్, జావిద్,రాజు,ప్రదీప్, శివ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ఫలించింది.. న్యాయం గెలిచింది

**- లగచర్ల రైతులకు ఎట్టకేలకు బెయిల్ మంజూరు కావడం హర్షణీయం**





38రోజుల తర్వాత 24 మంది రైతులకు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా న్యాయమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఇది లగచర్ల రైతుల విజయం..రేవంత్ సర్కార్ కు ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థపై మరింత నమ్మకం పెరిగింది పార్లమెంట్ సమావేశాల తర్వాత లగచర్లలో పర్యటిస్తాను.. బాధితులను కలుస్తాను ఇప్పటికైనా అమాయక రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలి నా నియోజకవర్గ రైతులకు అన్యాయం చేస్తానంటే చూస్తూ ఊరుకోను రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటా అని మంత్రి అరుణ తెలిపారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..



ప్రజావినికిడి,(కొత్తూరు):ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్వాలిటిగా,ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు.కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో అధికారులు చేస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,సెక్రెటరీ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంటాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులేషన్ చేయాలి

**ఏఎన్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు డి అరుణ..!**

**జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు 48 గంటల దీక్షకు పూనుకున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు..**

**గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయండి డి అరుణ..!**




ప్రజావినికిడి,(హైదరాబాద్): కాంటాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులేషన్ చేయాలని కాంటాక్ట్ జిల్లా అధ్యక్షురాలు అరుణ అన్నారు.రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద 48 గంటల దీక్షకు కాంటాక్ట్ ఏఎన్ఎంలు పూనుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ 48 గంటల దీక్ష చేయడానికి కారణము ఏఎన్ఎం లు ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని తెలిపారు. అందరికీ కాంట్రాక్ట్ యధావిధిగా ఎటువంటి ఎగ్జామ్ లేకుండా రెగ్యులర్ చేయడానికి మేము ఈ దీక్షను పూనుకున్నాము. కాబట్టి గవర్నమెంట్ మా బాధలను చూసి మమ్మల్ని అందరినీ యధావిధిగా రెగ్యులర్ చేయాలని కోరుకుంటున్నాము. ఈ ఎగ్జామ్ రాయడానికి అర్హులేని సిస్టర్లు కూడా ఉన్నారు. ఎందుకంటే వాళ్లకు ఏజ్ అయిపోయింది ఈ ఎగ్జామ్ కంప్యూటర్ ఎగ్జామ్ పెట్టారు.ఇవి మేము రాయలేని పరిస్థితి ఎందుకంటే ఇప్పుడు ఫ్రెషర్స్ ఉన్నా కొత్త పిల్లలు ఉన్నారు. వాళ్లతో మేము పోటీ పడలేము వాళ్లకు మేము గత 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నాము. కానీ మా సర్వీస్ ని చూడట్లేదు.మా ఏజ్ ని చూడట్లేదు చూడకుండా గత 22 సంవత్సరాలుగా కాంటాక్ట్ చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి తాకిన న్యాయం చేయాలని వారు ప్రధానంగా కోరుతున్నారు.మాకు ఏదైనా సహకారం చేయాలని ఈ 48 గంటలు దీక్షను పూనుకున్నాము.ఈ 48 దీక్ష లో జిల్లా అధ్యక్షురాలు డి అరుణ,జీ సువర్ణ , మన,పద్మ ,సునీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలోని స్కూలు విద్యార్థుల సమస్యలపై శాసనమండలిలో గళం విప్పిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..

**రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు చైర్మన్ గా ముఖ్యమంత్రి తే ఉండాలి..**

**ముఖ్యమంత్రి చైర్మన్ అయితే అన్ని సమస్యలకు పూర్తి బాధ్యుడవుతాడు..**

**ముగ్గురు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను, స్కూల్ యూనియన్ లీడర్లను కమిటీలో సభ్యులుగా చేర్చండి..**

**ప్రతి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ను,స్టాఫ్ ను ఏర్పాటు చేయండి..**

**తెలంగాణలోని అన్ని స్కూళ్లకు ముఖ్యమంత్రి చైర్మన్ గా ఉంటే బాగుంటుందనేది నా అభిప్రాయం.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**శాసన మండలి లో గురుకుల ఇతర పాఠశాలలో మౌలిక వసతులపై జరిగిన షార్ట్ డిస్కర్షన్ లో మాట్లాడిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..**



ప్రజావినికిడి,(హైదరాబాద్):తెలంగాణలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు జిల్లా పరిషత్ పాఠశాలలు గురుకుల పాఠశాలలు, అందులో చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థిని విద్యార్థులు ఎన్నో వర్ణనాతీతమైన బాధలు పడుతున్నారని,అన్ని స్కూళ్లకు విద్యాశాఖ మంత్రిగా ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి చైర్మన్ గా ఉంటే బాగుంటుందని, ఇదే తన అభిప్రాయమని శాసనమండలిలో గురుకుల అలాగే ఇతర పాఠశాలలలో మౌలిక వసతులపై జరిగిన షార్ట్ డిస్కషన్ లో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తన గళం విప్పి ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఇంకా విద్యార్థుల సమస్యలపై శాసన మండలి లో మాట్లాడుతూ విద్యార్థులు పడుతున్న అవస్థలను వివరిస్తూ వర్షాకాలంలో చలికాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటు వారికి ప్రభుత్వ హాస్టల్ లలో హీటర్ల అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యార్థులందరూ ఒకచోట కూర్చుని తినడానికి అవసరమైన డైనింగ్ హాల్ తో పాటు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా ఎలాగా నియమితులైనట్టు బిల్లు తీసుకువచ్చారో, అలాగే రాష్ట్రంలోని అన్ని స్కూళ్లకు ఆయనే చైర్మన్ గా ఉంటే విద్యార్థుల మౌలిక వసతులకు సంబంధించి, విద్యార్థుల అనేకమైన సమస్యలకు, విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ కు, విద్యార్థుల మరణాలకు సంబంధించి చర్యలు తీసుకునే అవకాశం చైర్మన్ కు ఉంటుందని, అలాగే ముఖ్యమంత్రి చైర్మన్ అయితే హాస్టల్లో విద్యార్థుల మౌలిక సదుపాయాలకు, విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ కు, విద్యార్థుల మరణాలకు ఆయనే బాధ్యులవుతాడు కాబట్టి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ ప్రక్షాళన అవుతుందని,ఇదే తన అభిప్రాయమని శాసనమండలిలో తెలిపారు.విద్యార్థులు హాస్టల్లో వాష్ రూమ్ లకు వెళ్ళినప్పుడు పడుతున్న అవస్థలను గమనించి 1000 కోట్ల రూపాయలు ఇస్తే సకల సదుపాయాలు కల్పిస్తానన్న తీన్మార్ మల్లన్న వాదనతో ఏకీభవిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి చైర్మన్ గా వ్యవహరిస్తూ స్టూడెంట్ యూనియన్ సభ్యులను,మన శాసనమండలిలో ఉన్న ముగ్గురు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలతో కలుపుకొని కమిటీలను ఏర్పరచుకొని ముందుకు పోతే విద్యా వ్యవస్థ ప్రక్షాలనవుతుందని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో ప్రత్యేకంగా ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ను, స్టాప్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

# అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి..

**ఆయనపై ఎస్సి ఎస్టీ కేసు పెట్టాలి.. అంబేద్కర్ కే కాదు దేశానికి అవమానమే : కేవిపిఎస్..**




ప్రజావినికిడి,(అంబర్ పేట్): రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని కే విపిఎస్ అంబర్ పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ తిలక్ నగర్ చౌరస్తా ల్లో దగ్ధం చేయడం జరిగింది.

అమిత్ షా ఖబడ్దార్ అంబేద్కర్ జిందాబాద్ రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ కేవీపీఎస్ నాయకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా కెవిపిఎస్ నగర నాయకులు మహేందర్ కేవిపిఎస్ గ్రేట్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ జిల్లా కార్యదర్శి బి.సుబ్బారావు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచి మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలని వారి డిమాండ్ చేశారు.

అహంకార పూరితమైన అలాగే తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడుతూ, భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు.ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని,అలాగే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు

భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హిందుత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.

అమిత్ షా అలాగే బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు.

ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు అదేవిధంగా ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. డిసెంబర్ 20,21నఅన్ని సామాజిక ప్రజాసంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడుతామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నగర నాయకులు జి. రాములు నియోజకవర్గ సభ్యులు అర్జున్ జనార్ధన్ మహదేవ్ కిషన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# క్రీడలతోనే విశ్వాసం,క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు..

- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర ఆర్థిక విభాగం అదనపు కార్యదర్శి కిరణ్మయి..
- షాద్ నగర్ కమ్మదనం గురుకుల పాఠశాలలో సంక్షేమ గ్రూపులలో పదవ రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభం..
- క్రీడలను ప్రారంభించిన షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రంగస్వామి..
- కుమ్మదానం సంక్షేమ గురుకులంలో అంగరంగ వైభవంగా 10వ రాష్ట్ర స్థాయి క్రీడలు..
- ఆర్ట్ గ్యాలరీని ప్రశంసించిన ప్రముఖులు..
- డ్రంక్ అండ్ డ్రైవ్ పై వినూత్నంగా రూపొందించిన టెక్నాలజీని ప్రదర్శించిన విద్యార్థినిలు..
- డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలను అరికట్టేందుకు విద్యార్థినీల నూతన ప్రయోగం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
క్రీడలతోనే విద్యార్థుల్లో విశ్వాసం క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు వస్తాయని తద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు సహకరిస్తాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర ఆర్థిక విభాగం అదనపు కార్యదర్శి కిరణ్మయి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం కమ్మదనం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకులం ప్రాంగణంలో 10వ రాష్ట్రస్థాయి క్రీడలు ప్రారంభం అయ్యాయి.
ఈ క్రీడలను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర ఆర్థిక విభాగం అదనపు కార్యదర్శి కిరణ్మయి,షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రంగస్వామ,పట్టణ సిఐ విజయ్ కుమార్, సంక్షేమ విద్యాలయాల రాష్ట్ర అధికారి భీమయ్య,మల్టీజోన్ 2 అధికారిని రజని, జోనల్ ఆఫీసర్ వివేకానంద,ఇతర గురుకులాలకు చెందిన ప్రిన్సిపల్స్,పీడి తదితర సిబ్బంది పెద్ద ఎత్తున హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాలకు సంబంధించిన విద్యార్థినీలు ఈ క్రీడలు పాల్గొన్నారు. గురువారం ప్రారంభమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ఫైనాన్స్ అదనపు కార్యదర్శి జ్యోతిర్మయి పోలీస్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామి క్రీడలను



ప్రారంభించారు అంతకుముందు.. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్ర అదనపు కార్యదర్శి కిరణ్మయి మాట్లాడుతూ,క్రీడలు మానసిక విశ్వాసాన్ని కూడా పెంచుతాయని ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థుల్లో పోటీ తత్వం వల్ల నాయకత్వ లక్షణాలు వస్తాయని,ఎంతో క్రమశిక్షణ పెరుగుతుందని ఆమె సూచించారు. ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ,గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులను గురువులను ఎప్పటికీ మర్చిపోకూడదని వారి సూచనలతో అభివృద్ధి సాధించాలని అన్నారు. క్రీడలు ఎంతో శక్తివంతమైనవని అన్నారు. క్రీడలతో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సునాయాసంగా వస్తాయని అన్నారు. నేడు జాతీయ క్రీడల్లో రాణిస్తున్న ఎంతోమంది క్రీడాకారులకు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు లభిస్తున్నాయని ఈ సందర్భంగా హైదరాబాది క్రికెటర్ సిరాజ్ గురించి కూడా ఆయన నిదర్శనంగా చెప్పారు. కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత మాట్లాడుతూ.. కమ్మదనం గురుకుల విద్యాభివృద్ధికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆమె సభలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా గురుకులాల ప్రగతికి రాష్ట్ర కార్యదర్శి అలుగు వర్షిని చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు. ఈనెల 21వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

### ఆకట్టుకున్న ఆర్ట్ గ్యాలరీ
### - డ్రంక్ అండ్ డ్రైవ్ వినూత్న టెక్నాలజీ

పదవ రాష్ట్ర స్థాయి గురుకులాల ఆటల పోటీల సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాల నివారణ కోసం వినూత్నంగా రూపొందించిన టెక్నాలజీని చూసి ప్రముఖులు చప్పట్లు కొట్టారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ కోడింగ్ అకాడమీ 9వ తరగతి విద్యార్థినిలు టిన్స్ ప్రియ,ఆకల్య, అలేఖ్య, మాన్విత, అశ్రిత
ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్ కు సంబంధించి వాహనాలు ఆటోమేటిక్ గా నిలిచిపోవడం వంటి నూతన ప్రయోగాలు ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారి విద్యార్థుల ఆలోచనలు చూసి షాద్ నగర్ ఏసిపి రంగస్వామి పట్టణ సిఐ విజయ్ కుమార్ తదితర ప్రముఖులు జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందిస్తూ చప్పట్లు కొట్టారు.
మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమై ఏటా చనిపోతున్న వారి సంఖ్యను పోలీసులకు గ్యాలరీలో సంఖ్యాపరంగా వివరించారు. రోడ్డు ప్రమాదాలకు ఎక్కువ మద్యం మత్తులో జరుగుతున్న విషయాలను స్పష్టం చేశారు. నూతన పద్ధతిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టడానికి వాహనాల్లో కూర్చున్న వారితో ఆటోమేటిక్గా వాహనాలు నిలిచిపోయేలా ప్రయోగాత్మకంగా చేపట్టిన నూతన టెక్నాలజీ వివరించిన అనంతరం అందరూ అభినందించారు. చిన్నారులు ఎంతో దూర దృష్టితో వ్యవహరించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చేపట్టిన ఈ ప్రయోగం ఇంత అద్భుతంగా ఉందని ఏసీబీ



రంగస్వామి సిఐ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నేతలు ఇబ్రహీం శ్రీకాంత్ రెడ్డి బాలరాజు గౌడ్ నవీన్ తదితరులు తెలిపారు. ఈ క్రీడలు రూతోమని, చందర్, ఉదయభాస్కర్ ల ఆధ్వర్యంలో కొనసాగుతాయి.

## తెలంగాణ భవన్ మెయిన్ గేటు వద్ద
# సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలకు నిరసనగా తెలంగాణ భవన్ మెయిన్ గేటు ముందు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు నినాదాలు చేసి తమ నిరసనను వ్యక్తపరిచారు.
ఫార్ములా-ఈ కార్ రేసింగ్పై ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను ఏ1గా, ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్ను ఏ2గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ప్రయివేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు. ఏసీబీ అధికారులు



కేటీఆర్పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇటీవల అనుమతించిన సంగతి తెలిసిందే. గవర్నర్ అనుమతితో తదుపరి చర్యలకు కాంగ్రెస్ సర్కార్ ఉపక్రమించింది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని కేటీఆర్పై అభియోగం మోపారు. కేటీఆర్పై 4 సెక్షన్లు.. 13(1)%A%,13(2)పీసీ యాక్ట్,409,120%B% కింద కేసు నమోదు చేసింది ఏసీబీ.
ఫార్ములా %-% ఈ కార్ రేసులో కేసు నమోదుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శాసనసభా వేదికగా స్పందించారు. ఫార్ములా %-% ఈ కార్ రేసింగ్పై అసెంబ్లీలో చర్చకు పెడితే.. సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మిమ్మల్ని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే,ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే చిత్తశుద్ధి ఉంటే,ఈ రేసులో ఏదో కుంభకోణం జరిగిందని అంటున్నారు కదా..? దాని మీద చర్చ పెట్టండి. మొత్తం సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## అమిత్ షా మాట్లాడిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దళిత సంఘాల నాయకులు..

ప్రజావినికిడి,(హైదరాబాద్): అంబేడ్కర్ పై అమిత్ షా అహంకారపు మాటలను తీవ్రంగా ఖండిస్తూ,వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ,లేని యెడల దళిత సంఘాలు అన్ని ఏకమై దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. (సుంకుసాల సంపత్ మాదిగ)"అంబేడ్కర్, అంబేడ్కర్, అంబేడ్కర్,అంబేడ్కర్ ఈ నామ జపం ఇప్పుడు ఫ్యాషన్ అయిపోయింది. అన్నిసార్లు దేవుడు పేరును స్మరిస్తే ఏడు జన్మలు పాటు స్వర్గ ప్రాప్తి పొందేవారు. అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చెప్పింది బిజెపి మనసులో వున్న మాట బయటకు వచ్చిందనే దానికి నిదర్శనం..మా బ్రతుకులు,మా తలరాతలు మార్చిన దేవుడు బాబా సాహెబ్ అంబేద్కర్ మేము బాబాసాహెబ్ను నమ్మేవాళ్లం,ఆయనే మా దేవుడు,ఎప్పటికీ అంబేద్కర్ ను స్మరించుకుంటూనే వుంటాం అని వారు అన్నారు.




## ఆటల పోటీలు ప్రారంభం..



ప్రజావినికిడి, (నాంపల్లి): టీఎన్జీఎస్ సెంట్రల్ యూనియన్, అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆట పోటీల భాగంగా పురుషులు,మహిళల ఇండోర్ ఆట పోటీలకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగ్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి డా.ముజీబ్ ప్రారంభించారు. గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు.ఎం.బి.కృష్ణ యాదవ్,కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్,నాయకులు ముహమ్మద్ నాజిర్, బోలిగిద్ద శంకర్, రంగారెడ్డి అధ్యక్షులు. లక్ష్మణ్,సిటీ యూనిట్ కార్యదర్శి హరికృష్ణ, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్,మాజీ సభ్యురాలు.జానకి, ప్రత్యేక ఆహ్వానితులు సీమ ముజీబ్ పాల్గొన్నారు.గురువారం రోజు నిర్వహించిన మహిళల ఆట పోటీలలో క్యారమ్స్, చెస్,షటిల్ పోటీలు జరిగాయి. స్వామినాథన్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ భాగంగా మూడో రోజు డెంటల్ జట్టు పై సి.ఆర్.ఓ జట్టు,ఇరిగేషన్ జట్టు పై డీఈఓ జట్టు, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ పై హైదరాబాద్ యూత్ ఫోర్స్ జట్టు, ఐ.జి.జట్టు పై సి.టి.ఓ.జట్టు,ఎక్సైజ్ జట్టుపై అగ్రికల్చర్ యూనివర్సిటీ జట్టు, గాంధీ ఆసుపత్రి జట్టు పై సెంట్రల్ సెంట్రల్ లైబ్రరీ జట్టు విజయం సాధించాయి. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సభ్యులు కేఆర్ రాజ్ కుమార్,కుర్రాడి శ్రీనివాస్,ఖాలిద్ అహ్మద్,వైదిక్ శాస్త్ర,ముఖిమ్ ఖురేషి,శ్రీధర్ నాయుడు,గీతా సింగ్, సుజాత,మొహమ్మద్ వహీద్ పాల్గొన్నారు. ఆట పోటీల కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులందరికీ భోజన సదుపాయాలు కల్పించారు.

## మణికొండ అల్కపూరి కాలనీ లో
# కమర్షియల్ షెట్టర్స్ ను తొలగించిన హైడ్రా..

- రెసిడెన్షియల్ నుండి కమర్షియల్ గా కన్వెన్షన్ అయింది..
- మణికొండ మునిసిపాలిటీకి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లిస్తున్నాము..
- తెల్లవారుజామున ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు..
- షాపులు కూల్చడంతో బతుకుదెరువు లేకుండా చేశారని ప్రజలు కన్నీరు మున్నీరు..







ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): డిసెంబర్ 19, గండిపేట్ మండల పరిధిలో మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్ షిప్ లో గత ఆరు సంవత్సరాలుగా హాయిగా నడుపుతున్న కమర్షియల్ షాపులను హఠాత్తుగా గురువారం నాడు కూల్చివేయడం జరిగింది. ఈ షాపులు కూల్చివేతతో వ్యాపారస్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మణికొండ మున్సిపాలిటీ లో గత ఆరు సంవత్సరాలుగా మేము కమర్షియల్ టాక్స్ చెల్లిస్తున్నామని వ్యాపారులు అంటున్నారు. 6 సంవత్సరాలుగా మార్నింగ్ రాగ అసోసియేషన్ కి మేము కమర్షియల్ మెయింటెనెన్స్ కూడా చెల్లిస్తున్నామని తమ జీవనోపాధి అయిన షాపులను కూల్చడంతో తమకు బతుకుతెరువు లేకుండా చేశారని కన్నీరు మున్నీరు అవుతున్నారు. మణికొండ మున్సిపాలిటీ అధికారులు,షాపు యజమానులకు ఎటువంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా తమ షాపులను ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ విధంగా మా షాపులను మణికొండ మున్సిపాలిటీ కూల్చివేస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తమకు న్యాయం చేయమని షాపు యాజమాన్యం ప్రభుత్వాన్ని బతిమిలాడుతున్నారు. స్థానికుల డిమాండ్ మేరకే మేము ఇక్కడ షాపులను నడుపుతున్నామని వ్యాపారస్తులు తెలియజేస్తున్నారు. మణికొండ మున్సిపాలిటీ లో ఉన్న మిగతా షాపులను వదిలేసి మా షాపులనే ఎందుకు కూల్చివేశారని స్థానికులు అదేవిధంగా షాపు యజమాన్యులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఓ బాడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ వ్యాపారులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఏది ఏమైనా అకారణంగా ఈరోజు దుకాణదారులందరూ రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అమిత్ షా క్షమాపణ చెప్పాలి..

## షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"

**అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆందోళన.. హాజరైన మంత్రులు తదితర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు..**





ప్రజావినికిడి,(హైదరాబాద్):
దేశ ప్రజలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ ఎదుట గురువారం కాంగ్రెస్ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ భవనం ఎదుట మంత్రులు ఎమ్మెల్యేలు పలువురు ఆందోళనకు దిగారు.అమిత్ షా క్షమాపణ చెప్పాలి. రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేసినట్టు స్థానిక మీడియా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ,రాజ్యసభలో అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే వారికి రాజ్యాంగం పట్ల నమ్మకం,గౌరవం లేదని అర్థమవుతుందని తెలిపారు.మొన్నటి రోజు రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను తాను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు.అమిత్ షా చేసిన తప్పును కప్పి పుచ్చుకొని దేశ ప్రజలను బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ పట్ల ఆమర్యాదగా మాట్లాడి బీజేపీ నాయకుల మనసులో ఏముందో వెలిబుచ్చారని అన్నారు.బీజేపీ నేతలకు దళితుల పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరితను వక్రీకరించే ప్రయత్నం కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.అసెంబ్లీ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నట్లు తెలిపారు.

# కుట్ర,చీటింగ్,అధికార దుర్వినియోగం చేసిన మాజీ మంత్రి "కేటీఆర్" పై ఏసీబీ కేసు నమోదు చేయడం సభబే..

### - పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి...







ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వము చేసినన్ని అవినీతి, అక్రమాలు అన్నీ ఇన్నీ కావని "ఈ- కార్ రేస్" అందుకు నిదర్శనము.గత ప్రభుత్వము చేసినన్ని అధికార దుర్వినియోగాలు, ప్రజల సంపద దుర్వినియోగాలు, నీతిమాలిన పనులు తొవ్వే కొద్ది బయటపడుతున్నాయి ఈ- కార్ రేస్ విషయంలో కేటీఆర్ పై ఏసీబీ అధికారులు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారనె అభియోగంపై నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. "ఆర్బిఐ" గైడ్లైన్స్ కు విరుద్ధంగా ఎఫ్ఈఓ కంపెనీకి గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాల ప్రకారం 45 కోట్లు చెల్లించిన హెచ్ఎండిఏ.కేబినెట్ అనుమతి,ఫైనాన్స్ క్లియరెన్స్ లేకుండా నిధులు చెల్లించినట్లు కేటీఆర్ పై అభియోగం. విదేశీ కంపెనీకి ఇండియన్ కరెన్సీ చెల్లించడం పై గత ప్రభుత్వానికి ఎనిమిది కోట్ల ఫైన్ వేసిన ఆర్బిఐ.ఆర్బిఐ కి 8 కోట్లు చెల్లించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం. కేబినెట్ అనుమతి లేకుండా నిర్ణయం తీసుకున్నారని, కేటీఆర్ పై కుట్ర, చీటింగ్ సెక్షన్ల కింద ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు.అప్పటి మంత్రి అయిన కేటీఆర్ ఆదేశాలతో నిధులు చెల్లించిన ఐఏఎస్ అరవింద్ కుమార్. అప్పటి హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ బి ఎల్ ఎన్ రెడ్డి ఈ విషయంలో భాగస్వామి అయినందుకు ఈయనపై కూడా కేసు నమోదు.ఈ ఒక్క విషయంలోనే కాదు, దాదాపుగా అన్ని పనులలో గత ప్రభుత్వము అవినీతికి,అధికార దుర్వినియోగానికి పాల్పడ్డదని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ నమ్ముతున్నది.
కావున ప్రస్తుత ప్రభుత్వము ఈ కేసును నాన్చకుండా, బెదిరింపులకు పోకుండా,చట్ట ప్రకారము చర్యలు తీసుకున్నప్పుడే,ఈ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకము, విశ్వాసము కలుగును. కావున "ఈ- కార్ రేస్" విషయంలో జరిగిన అధికార దుర్వినియోగము, ప్రభుత్వ ధనము మరియు ప్రజల సంపద దుర్వినియోగానికి కారకులైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి ప్రజల తరపున మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

# క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన రష్యా

**ఫ్రీగా పంపిణీ చేయాలని నిర్ణయం!**
**జనవరిలో రష్యన్ మార్కెట్‌లో**
**అందుబాటులోకి**




డిసెంబర్ 19ప్రజావినికిడి:
క్యాన్సర్ కేసులు ఇప్పుడు ప్రతిచోటా నమోదవుతున్నాయి. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందిస్తేనే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఇప్పుడు రష్యా క్యాన్సర్ కోసం ప్రత్యేక వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. ఎంఆర్ఎంఏ ఆధారితంగా రూపొందించిన వ్యాక్సిన్ క్యాన్సర్‌తో పోరాడుతుందని రష్యా చెబుతోంది. విశేషమేమిటంటే ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ఇస్తామని రష్యా ప్రకటించింది. రష్యా అభివృద్ధి చేసిన ఎంఆర్ఎంఏ ఆధారిత క్యాన్సర్ వ్యాక్సిన్ 2025 ప్రారంభంలో విడుదల కానుంది. క్యాన్సర్ వ్యాక్సిన్ విడుదలైన వెంటనే రష్యన్ మార్కెట్‌లో అందుబాటులో ఉంటుంది. రష్యాలోని రేడియల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంలో ఒక ముఖ్యమైన ప్రకటనను విడుదల చేసింది. వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో క్యాన్సర్ కణితుల పెరుగుదలను నియంత్రించిందని తెలిపింది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులలో కణితులను నియంత్రించడంలో, వాటిని క్యాన్సర్ రహితంగా మార్చడంలో సహాయపడిందని గామాలియా నేషనల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఎపిడెమియాలజీ, మైక్రోబయాలజీ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్జ్‌బర్గ్ తెలిపారు. అనేక పరిశోధన సంస్థలు సమష్టి కృషితో క్యాన్సర్ వ్యాక్సిన్‌ను రూపొందించినట్టుగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. క్లీనికల్ ట్రయల్స్‌లో కణితి పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు మెటాస్టాసిస్ అంటే వ్యాధికారక ఏజెంట్‌ను నిరోధించిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ రోగికి క్యాన్సర్‌తో పోరాడే యాంటీబాడీని, రోగనిరోధక శక్తిని అందిస్తుంది. ఇది క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలతో పోరాడే ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడం ద్వారా, ఇది కణితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌తో సహా అనేక ప్రాణాంతక, ప్రమాదకరమైన కణితి కణాలకు వ్యతిరేకంగా కూడా ఈ టీకా ప్రభావవంతంగా ఉంటుందని రష్యా అంటోంది. వైద్యరంగంలో క్యాన్సర్ వ్యాక్సిన్ అనేది ఒక ప్రధాన మైలురాయి కానుంది. అనేక దేశాలు క్యాన్సర్‌తో పోరాడటానికి టీకాలు, మందులను అభివృద్ధి చేస్తున్నాయి. అయితే అవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. రష్యా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. రష్యా ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉంటుంది.ఈ ఏడాది ప్రారంభంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రకటన చేశారు. క్యాన్సర్‌తో పోరాడే వ్యాక్సిన్‌ను రష్యా అభివృద్ధి చేసిందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో మంచి ఫలితాలను చూపిందన్నారు. ఈ వ్యాక్సిన్‌ని అభివృద్ధి చేయడంలో దాదాపు విజయం సాధించామని తెలిపారు. ఇప్పుడు తాజాగా క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి రష్యా ప్రకటన చేసింది.

# కాంగ్రెస్ వల్ల క్వశ్చన్ అవర్ అర్థమే మారిపోయింది

**మంత్రులే ప్రశ్నలు అడిగి ప్రశ్నోత్తరాల అర్థాన్ని మార్చుతున్నారు**
**కొత్త సంస్కృతిని తీసుకరావొద్దు : హరీశ్‌రావు**



హైదరాబాద్,డిసెంబర్ 19ప్రజావినికిడి:
కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. దీనిపట్ల హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడటం ఏంటని, ఒక మంత్రి మరో మంత్రిని ప్రశ్నించడం ఏంటన్నారు. కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందన్నారు. అప్పుడు వారు సరిగ్గా చేసిఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. అయితే ఏ హోదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆయనకు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అతిఎక్కువ పాలించింది కాంగ్రెస్ పార్టీ. నేడు మూసీ వల్ల నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారంటే దానికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే నన్నారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను నల్లగొండ జిల్లా, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించేదే బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందే, తాము ఏం చేశామో చర్చ పెట్టాలన్నారు. ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నకు సూటిగా జవాబు వచ్చినట్లయితే పది ప్రశ్నలకు ఆన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు మూడు నాలుగు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుందని, ఒక్కో ప్రశ్నకు సూటిగా సమాధానం వచ్చేలా చూడాలన్నారు. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే తాము కల్పించుకోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వాటికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు.

.....................................................................

# రైతు సమస్యలపై వాయిదా తీర్మానం



హైదరాబాద్,డిసెంబర్ 19ప్రజావినికిడి:
అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మొదటి రోజు నుంచి పోరాడుతున్నది. ఇందులో భాగంగా రైతు సమస్యలపై వాయిదా తీర్మానం ఇచ్చింది. పెట్టుబడి సాయంతోపాటు రూ.2 లక్షల వరకు ప్రతి రైతుకు రుణ మాఫీ చేయడంతోపాటు.. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేసింది.రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు అందరు రైతులకు రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.

# విద్యార్థికి గాయాల ఘటనలో ప్రిన్సిపాల్ సస్పెన్షన్



యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19ప్రజావినికిడి: రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్‌ను యాదాద్రి, భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు అతడిపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నల్లగొండ జిల్లా గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్ బుధవారం రోజు ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు తొటి విద్యార్థులకు సర్వ్ చేస్తుండగా రాగి జావ జారీపడి కాళ్ల మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో విద్యార్థి మదన్, వంట మనిషి బోయ ఇందిరకు గాయాలయ్యాయి. సర్వేల్ గురుకులంలో 650 మంది చదువుతుండగా కేవలం ఆరుగురు వంట మనుషులు మాత్రమే ఉన్నారు. ఇంతమందికి సర్వ్ చేయడం ఇబ్బందిగా మారడంతో ప్రిన్సిపాల్ ప్రతి రోజూ విద్యార్థులతోనే పనిచేయిస్తున్నారు. విద్యార్థికి గాయాలైన విషయం తెలియడం తో మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశాలకు చేరుకున్నారు. మెనూలో లేని రాగి జావను వడ్డించడం చూస్తే గురుకుల పాఠశాలలో రోజూ మెనూ పాటించడం లేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని, చదువులు కూడా సరిగ్గా చెప్ప డం లేదని, రోజూ ఎనిమిదో తరగతి విద్యార్థులతో డైనింగ్ హాల్‌లో పనులు చేయిస్తున్నారని పలువురు విద్యార్థులు ఆరోపించారు.